ఓబీసీ కమిషన్ సిఫార్సుపై హర్షం

నల్లకుంట: రాష్ట్రంలోని 27 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చడానికి జాతీయ బీసీ కమిషన్ సిఫార్సు చేయడంపై సారోళ్ల క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకుడు బోరెద ప్రవీణ్ కుమార్, జాజే వేదాకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిద్దరూ మాట్లాడారు. 27 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర క్యాబినేట్ బిల్లు పాస్ చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏళ్లుగా తమ కులాలను ఏ ప్రభుత్వాలు గుర్తించలేదని, దీంతో తాము అన్ని రంగాలలో వెనుకబడి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చితే తమ పిల్లల భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

'మార్జినోళ్లు' పుస్తకావిష్కరణ

కవాడిగూడ: ప్రముఖ నవలా రచయిత పి. శ్రీనివాస్‌గౌడ్ రచించిన మార్జినోళ్లు కథల సంపుటిని ఆదివారం ఐఆర్‌ఎస్ ఆఫీసర్ డాక్టర్ జల్దీ విద్యాధర్, ప్రముఖ కథకుడు, పాత్రికేయుడు బుద్ది యజ్ఞమూర్తి ఆవిష్కరించారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న బుక్‌ఫెయిర్‌లో కవి, అనువాదకుడు డాక్టర్ జీవి రత్నాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... సమాజ చైతన్యానికి ప్రతీకగా శ్రీనివాస్‌గౌడ్ రచనలు ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ కథకులు సమ్మెట ఉమాదేవి, వంజారి రోహిణి, నస్రీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'యాపల్‌గూడ చిల్డ్రన్' విడుదల

కవాడిగూడ: ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 36వ జాతీయ పుస్తక ప్రదర్శనకు వేలాదిగా పుస్తక ప్రియులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులచే నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆదివాబాద్ జిల్లా యాపల్‌గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఇంగ్లిష్‌లో రాసిన కథల పుస్తకం 'ది స్టోరీస్ ఆఫ్ యాపల్‌గూడ చిల్డ్రన్' పుస్తకాన్ని బాలసాహితీ వేత్తలు వీఆర్ శర్మ, పద్మశ్రీ చొక్కాపు వెంకట్రమణ, బుక్‌ఫెయిర్ ఉపాధ్యక్షుడు కోయ చంద్రమోహన్, రమా శ్యాం డిల్యా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తూరాటి గంగన్న, బి. గంగయ్య, ఉపాధ్యాయులు బాబురావు, షేక్ అలీ, జంగు, జాదవ్ స్వాతి, కృష్ణకుమార్, పసుల రవి పాల్గొన్నారు.

శ్రీజ కోట్స్ సంపుటి..

చిక్కడపల్లి: పెద్దల సూక్తులు అనుసరణీయమని ప్రముఖ సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య అన్నారు. త్యాగరాయ గానసభలో ప్రముఖ నటి, రచయిత్రి డాక్టర్ శ్రీజ సాదినేని రచించిన శ్రీజ కోట్స్(నిప్పులాంటి నిజాలు) సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ.. శ్రీజ తన జీవితంలో ఎదురైన సంఘటనలను వెలుగులోకి తెచ్చారన్నారు. శ్రీజ నటించిన నేషనల్ హైవే నాటికలో ఆమె నటనను పలువురు కొనియాడారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సినీ దర్శకుడు గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'హార్మ్‌లెస్' క్రిమినల్స్ నవల ఆవిష్కరణ

కవాడిగూడ: జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా రవ్వ శ్రీహరి వేదికపైన ప్రముఖ నవలా రచయిత చిలకమర్రి కృష్ణ రచించిన హార్మ్‌లెస్ క్రిమినల్స్ నవలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎలక్షన్ చీఫ్ కమిషనర్ వీఎస్ సంపత్, మాజీ పీసీసీఎఫ్ డాక్టర్ కె.పి శ్రీవాసుకి మాట్లాడుతూ.. లాజిక్, మ్యాజిక్‌ల కలబోతే హార్మ్‌లెస్ క్రిమినల్స్ నవల అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకుడు హేమచంద్ర, కశ్యప్, విజయఫణి తదితరులు పాల్గొన్నారు.

అభినందన సత్కారం



కార్పొరేటర్ దంపతులను సత్కరిస్తున్న గౌతమ్‌రావు

కాచిగూడ: కార్పొరేటర్‌గా మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్ యాదవ్ దంపతులను బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు ఘనంగా సత్కరించారు. అనంతరం నింబోలిఅడ్డాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో కేసరి నర్సింగ్ యాదవ్, సుభాశ్ పటేల్, శ్యామ్‌రాజ్, కృష్ణకుమార్, నాగభూషణం చారి, షీర్‌సాగర్, హజారి బాబు, బల్వీర్, ఎం.నర్సింగ్ రావు, బి.భీమ్‌రాజ్, రాజ్‌కుమార్, వాసు, రవియాదవ్, పంకజ్, నాగు, దీపక్, రాము, శైలేందర్, సూరి, ప్రశాంత్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గంగపుత్ర సంఘం



కాచిగూడ: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం కాచిగూడ ప్రాంతానికి చెందిన గంగపుత్ర సంఘ నేత డాక్టర్ బి.లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణప్రదేశ్ గంగపుత్ర సంఘం డైరీ–2024ను అందజేశారు. కార్యక్రమంలో ప్రదేశ్ గంపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

కమనీయం దివ్యలీలా కల్యాణం

నల్లకుంట: ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ కుసుమహరనాథ ఆశ్రమం కుసుమహరుల నామస్మరణలతో మార్మోగింది. ఆదివారం ఉదయం 5 గంటలకు ఏకాహము ముగిసింది. అనంతరం కుసుమహరనాథుల మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో కుసుమహరుల దివ్యలీలా కల్యాణ మహోత్సవం నిర్వహించారు.

జాతీయ విద్యావిధానంపై పోరాడాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పాసిజానికి, జాతీయ విద్యా విధానం–2020కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని భారత్ బచావో రాష్ట్ర నాయకులు ఉన్న సోమయ్య, జైసింగ్ రాథోడ్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫిబ్రవరి 25, 26 తేదీల్లో జరగనున్న అఖిల భారత విద్యార్థుల సదస్సు పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. నాయకులు ఆజాద్, శ్రావణ్, మహేశ్, రాంబాబు, కుమార్, నాగవర్ధన్, వెంగల్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కాచిగూడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.గీతామూర్తి పిలుపునిచ్చారు. భాగ్యనగర్ సమితి సభ్యుల నేతృత్వంలో బర్కత్‌పుర బాగ్ మహిళా శక్తి సమ్మేళనం ఆదివారం నారాయణగూడలో ఘనంగా జరిగింది. వివిధ మహిళా సంఘాలు కలిసి మహిళా సమన్వయం పేరుతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సినీనటి రోజారమణి, గడ్డం సరోజా వెంకట్, సైనా జైస్వాల్, దీప్తి వాజ్‌పేయి, సౌందర్య లహరి, కొండూరి పద్మావతి, భాగ్యశ్రీ, ప్రొద్దుటూరి రూప, ప్రసన్న లక్ష్మి, ఉమాదేవి, భాస్కర లక్ష్మి, శైలజా విసంశెట్టి, విజయలక్ష్మి, అనసూయ, డాక్టర్ మాధవి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

కాచిగూడ: ఓటాన్ బడ్జెట్‌లో బీసీలకు కేటాయించిన రూ.8వేల కోట్లను రూ.20 వేల కోట్లకు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఆదివారం కాచిగూడ అభినందన్ గ్రాండ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.2.75 వేల కోట్ల ఓటాన్ బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.8 వేల కోట్లు కేటాయించడం సరికాదన్నారు. బడ్జెట్‌లో కొత్త స్కీములు లేవని, పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీల పెంపు ప్రస్తావన లేదన్నారు. కాలేజీ విద్యార్థులకు ఫీజులు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి బడ్జెట్‌లో కేటాయింపే లేదని విమర్శించారు. బీసీ కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం రూ.4 వేల కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్లు, 12 బీసీ కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2వేల కోట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు. విదేశీ విద్య స్టైఫండ్ స్కీమ్ కింద ఇచ్చే ఉపకార వేతనాల బడ్జెట్‌ని రూ.60 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచాలన్నారు. బీసీ అడ్వకేట్లకు నెలకు రూ.1000 నుంచి రూ.10 వేలకు స్టైఫండ్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు గువ్వల భరత్ కుమార్, రాజేందర్, నందగోపాల్, టి.రాజ్‌కుమార్, అంజి, పృథ్విగౌడ్, సతీశ్, జయంతి గౌడ్, దినేశ్‌వర్మ, నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేస్తాం

కాచిగూడ: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రధాన రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. కులగణనతో పాటు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టడం తదితర డిమాండ్లతో కేంద్ర మంత్రులు, విపక్ష పార్టీల నేతలతో 8 రోజుల పాటు ఢిల్లీలో జరిపిన చర్చలు విజయవంతం అయ్యాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుజ్జ కృష్ణ, గువ్వల భవర్‌కుమార్, టి.రాజ్‌కుమార్, నందగోపాల్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం వివిధ పార్టీల నేతలను కలిసి బీసీల సమస్యలను వివరించారని తెలిపారు.

బీజేపీ ఓటమి కోసం కలిసి పోరాడుదాం



మహాసభలో మాట్లాడుతున్న జయకుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలోని కమ్యూనిస్టు శక్తుల ఐక్యతతో బీజేపీని ఓడించగలుగుతామని ఎంఎల్‌సీఐ(రెడ్ ఫ్లాగ్) కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.జయకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెడ్ ఫ్లాగ్ మూడో తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయకుమార్ మాట్లాడుతూ.. బీజేపీ విధానాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. బహుల జాతీ కంపెనీలకు జాతి సంపదను దోచిపెట్టే బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ కార్యదర్శి ప్రసాద్‌బాబు, రాష్ట్ర నాయకుడు మేడక చోనాశ్, తెలంగాణ నాయకులు లింగంపల్లి సత్యవర్ధన్, బసవ లింగప్ప, వేమూరి భాస్కర్, సుదమల్ల భాస్కర్, భుజేందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా దొంతి రాజేశ్ ఎన్నిక..

ఎంఎల్‌పీఐ(రెడ్ ఫ్లాగ్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దొంతి రాజేశ్ కన్నాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుదమల్ల భాస్కర్, వేముల భాస్కర్, భుజేందర్, బీఎన్ చారి, మిట్ట అంజన్న, ఖాసీం, సంతోశ్, సుధా, సత్యం, విజయ్, లింగస్వామిలతో పాటు మరో 13 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

ముషీరాబాద్: క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆలిండియా మజ్లిస్ తమేరే మిలత్ మదీనా మేన్షన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ ముస్తాక్ అలీ విద్యార్థులకు సూచించారు. ఆదివారం 8, 9వ తరగతి విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో సయ్యద్ ఖలీలుల్లా ఉస్సేనీ మెమోరియల్ స్కాలర్‌షిప్స్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఉమర్ హమేద్ షాదీక్, కోశాధికారి మహ్మద్ మినాజ్ జమాన్, కన్వీనర్ ప్రొఫెసర్ జైనుద్దీన్ నవిద్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

కాచిగూడ: దాదాపు 3లక్షల కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక నిధుల ప్రస్తావన లేకపోవడం శోచనీయమని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్‌సీహెచ్ రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రంగయ్య ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ సమస్యలతో ప్రపంచం విలవిల్లాడుతుంటే ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.

విద్య, వైద్యానికి నిధులు పెంచాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గత ప్రభుత్వాల మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్య, వైద్యానికి సరైన నిధులు కేటాయించలేదని బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంసోలు లక్ష్మణ్ విమర్శించారు. విద్య, వైద్యానికి బడ్జెట్‌లో 20 శాతం వరకు నిధులు పెంచాలని, బీసీ జనగణన చేయాలని డిమాండ్ చేశారు.

అన్ని డివిజన్లలో ఎంఎస్పీ కమిటీలు



సమావేశంలో మాట్లాడుతున్న సామియేల్

ముషీరాబాద్: ఎస్సీ వర్గీకరణ కోసం నగరంలో మాదిగ కులస్తులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రతి డివిజన్‌లో నూతన కమిటీలు వేస్తున్నట్లు ఎంఎస్పీ జాతీయ నాయకుడు, సికింద్రాబాద్, ముషీరాబాద్ నియోజకవర్గాల పర్యవేక్షకుడు మంథని సామియేల్ మాదిగ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్ ఇందిరానగర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం డివిజన్ ఎంఎస్పీ అధ్యక్షుడు ధశరథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సామియేల్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంఎస్పీ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ, నాయకులు ఎల్లయ్య మాదిగ, జీవన్, రాహుల్, లతాదేవి, అక్షయ పాల్గొన్నారు.

'రెసిడెన్స్' వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని సర్వోదయ కాలనీ అండ్ సూర్యనగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పొన్నాల ప్రవీణ్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా గురురాజ్ పట్వారీ, కోశాధికారిగా చెవ్వ శేఖర్, ఉపాధ్యక్షులుగా వాసుదేవన్, తిరుమల కోళ్ల ప్రదీప్, కె.నాగేశ్, ఎ.రవి, పి.వినయ్‌కుమార్, లీగల్ అడ్వైజర్‌గా హన్మంతు, గోపాలచారి, ఉపకార్యదర్శిగా పి.ప్రదీప్ రాహుల్ కుమార్‌సింగ్, చీఫ్ అడ్వైజర్ జె.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా ప్రతీక్ కుమార్, సిరాజ్ మొహియుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.మధు, రాహుల్ కార్తీక్‌సింగ్, కె.వినోద్‌కుమార్ తదితరులు ఎన్నికైయ్యారు.

కరసేవకులకు సన్మానం

కవాడిగూడ: అయోధ్య రామమందిరం కోసం కరసేవలో పాల్గొన్న వారిని కవాడిగూడ పరమేశ్వర రామాలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ పోటేల్ కృష్ణయాదవ్, విశ్వహిందూ పరిషత్ కవాడిగూడ ప్రఖండ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవలో పాల్గొన్నవారు అప్పటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహ కార్యదర్శి సత్యం, సభాధ్యక్షుడు పోటేల్ కృష్ణ యాదవ్, ధర్మజాగరణ సమన్వయ సమితి ప్రాంత సహ సంయోజకులు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది గోసేవా సమితి విభాగ్ ప్రముఖ్ వనజ కుమార్, ప్రముఖ వ్యాపార వేత్త పాటేల్ రాహుల్.. విశ్వహిందూ పరిషత్ కవాడిగూడ, విశ్వహిందూపరిషత్ సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు ముత్యాలరావు, కవాడిగూడ ఆర్యసమాజ్ నిర్వాహకులు గడీల ఆంజనేయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పరమేశ్వరాలయం కమిటీ సభ్యులు అశోక్, గోపాల్, గడీల ఆంజనేయులు, సీకే శంకర్‌రావు, భగవంత్ దాస్, నాగేందర్, నిత్యానంద్, కవాడిగూడ విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా స్వర్ణోత్సవాలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న స్వామి బోదమయానంద

కవాడిగూడ: దోమలగూడ రామకృష్ణ మఠంలో స్వర్ణోత్సవాలు ఆదివారం కనుల పండువగా జరిగాయి. తొలిరోజు ఉదయం 5.30 గంటలకు సుప్రభాతం, మంగళహారతి, దానం, భజనలు, 6.30 గంటలకు ఆలయ ప్రదక్షిణం, 7 గంటలకు విశేష పూజలు, విష్ణుసహస్ర నామ పారాయణం, భజనలు, 10.30 గంటలకు హోమం, 11.30 గంటలకు స్వామి బ్రహ్మానంద జీవితంపై సందేశ ప్రసంగాలు, 12.30 గంటలకు విశేష హారతి, భోజన ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు పండిట్ సయ్యన్ గోష్‌చే సితార వాయిద్య సంగీతం, పండిట్ మహేశ్‌చే తబలా సంగీతం నిర్వహించారు. కార్యక్రమాలలో సింగపూర్ రామకృష్ణ మఠం సభ్యుడు స్వామి సత్య లోకనంద, హైదరాబాద్ అధ్యక్ష స్వామి బోదమయానంద పాల్గొన్నారు. అనంతరం యువ సంఘర్ష్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

రాజకీయ భీష్ముడు కొణిజేటి రోశయ్య

మాజీ మంత్రి టీజీ వెంకటేశ్



రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంకటేశ్ తదితరులు

ముషీరాబాద్: రాజకీయాలలో భీష్ముడు దివంగ సీఎం కొణిజేటి రోశయ్య అని మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ కొనియాడారు. ఆదివారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య హాస్టల్‌లో వాసవి ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం మంత్రి పదవిలో కొనసాగిన ఘనత రోశయ్యకే చెందుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ కమిటీ చైర్మన్, వాసవి ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నాయకులు మహేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి 'గంగపుత్ర' సంఘం అధ్యక్షుడిగా నర్సింగ్

ముషీరాబాద్: గంగపుత్ర సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అరుంధతినగర్ గంగపుత్ర సంఘ అధ్యక్షుడు కై రంకొండ నర్సింగ్ గంగపుత్ర అన్నారు. ఆదివారం సంఘం 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడిగా రెండోసారి నర్సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సంఘం సభ్యులు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. గౌరవ అధ్యక్షుడిగా నాగుల ప్రకాశ్ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శిగా గాండ్ల దేవయ్య గంగపుత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూస రాజు గంగపుత్ర, ఉపాధ్యక్షుడిగా కాశమేని నవీన్ గంగపుత్ర, ప్రచార కార్యదర్శులుగా కాముని శివ గంగపుత్ర, పూస నరేశ్ గంగపుత్ర, సలహాదారులుగా గౌటి రాజయ్య గంగపుత్ర, కొమ్ము రాంచందర్ గంగపుత్ర, పంది పోచయ్య గంగపుత్ర, పంది భాస్కర్ గంగపుత్ర, గాండ్ల బాలకృష్ణ గంగపుత్ర పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

సుందరయ్య విజ్ఞానకేంద్రం: కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు బాలరాజు, జె.వెంకటేశ్, ఎండీ యూసఫ్, కె.సూర్యం, పాలడుగు భాస్కర్, నాగరత్నగౌడ్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.కె.బోస్, జి.రాంబాబు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం



పల్లకి సేవలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ వెంకటరమణ

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ ఎస్‌బీఐ కాలనీలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామారావు, సభ్యులు మదన్‌మోహన్, నాగలక్ష్మి, లత, శంకర్‌గౌడ్, కోటేశ్వరరావు, శంకర్, భోలక్‌పూర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

వేడుకగా పల్లకి సేవ

కాచిగూడ: సేవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు బాగ్ అంబర్‌పేటలో ఘనంగా నిర్వహించారు. మార్కండేయ స్వామి పల్లకి సేవలో రాచకొండ అడిషనల్ ఎస్పీ వెంకటరమణ, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జీఎల్ నరసింహారావు, చంద్రపాల్ బాబా, విజయ్‌కుమార్, శ్రీనివాస్, కాంగ్రెస్ నేత కైరంకొండ శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణాలు నిలపండి



శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నల్లకుంట: రక్తదానం.. ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రక్త దానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి(టీబీఎస్‌ఎస్) సంయుక్తాధ్వర్యంలో పీవీ నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. న్యూ నల్లకుంటలోని బ్రాహ్మణ హాస్టల్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణ హాస్టల్ ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు, టీబీఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సురేశ్ చందర్‌రావు, పీవీ ట్రస్టు ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వెంకటేశ్ ప్రారంభించారు. రాజకీయ చాణుక్యుడు, దివంగత నేత పీవీ నరసింహారావు నూతన ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతికి బాటలు వేశారని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ హాస్టల్ ప్రతినిధులు ప్రకాశ్‌రావు, అమిత్ దేశ్‌పాండే, పీవీ ట్రస్ట్ ప్రతినిధులు డాక్టర్ సుధాకిరణ్, రుక్మిణి, కనకపట్ల రాములు, కాంగ్రెస్ నాయకులు ఎస్. హరినాథ్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, సీహెచ్ మురళీకృష్ణ, పొన్నాడ సుబ్రహ్మణ్యం, పండరి, బీఆర్‌ఎస్ నాయకుడు సీహెచ్ సాయి మోహన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పంచరత్న కీర్తనల గోష్టి గానం



బృంద గానంలో పాల్గొన్న డీవీ మోహనకృష్ణ

నల్లకుంట: శ్రీ రామ గానసభ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ సరస్తి ఆలయంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. చివరి రోజు కార్యక్రమాన్ని గాన సభ కార్యదర్శి సాయి శ్రీనివాస శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటలకు త్యాగరాజ స్వామి ఆరాధన పూజ జరిగింది. అనంతరం కీర్తన సంగీత సంస్థ శిష్య బృంద గానం, జి.నాగరాజన్ భాగవతార్‌చే 'ఉంఛవృత్తి' వైభవంగా నిర్వహించారు. అలాగే టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు డీవీ మోహన కృష్ణ, ప్రముఖ సంగీత విద్వాంసులు వాస గోపినాథ్, పాండురంగ శర్మ, జయభాస్కర్, కేఎల్ మూర్తి బృందంచే నిర్వహించిన 'త్యాగరాజ స్వామి పంచరత్న కీర్తనల గోష్టి గానము' విశేషంగా అలరించింది. మధ్యాహ్నం మహా హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం కంభంపాటి సోదరుల 'సంక్షిప్త సుందరకాండ' గాన సహిత ప్రవచనాలు కట్టుకున్నాయి. ఆంజనేయ స్తుతి–మంగళహారతితో ఆరాధనోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో శ్రీ రామగాన సభ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి పీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో అర్హులకు లబ్ధి

నల్లకుంట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని టీపీసీసీ ఓబీసీ విభాగ వైస్ చైర్మన్ కట్టెల సుభాశ్ అన్నారు. నల్లకుంట నర్సింహ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో గృహజ్యోతి, సబ్సిడీ గ్యాస్ లబ్ధిదారుల వివరాల సేకరణ కోసం స్పెషల్ శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఎస్.హరినాథ్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, సీహెచ్.మురళీ కృష్ణతో కలిసి సుభాశ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహజ్యోతి పథకానికి అర్హులైన కుటుంబాల నుంచి అధికారులు సేకరిస్తున్న ఆధార్, రేషన్‌కార్డు నంబర్, విద్యుత్ బిల్లు, మొబైల్ నంబర్ తదితర వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీహెచ్ లలిత, పండరినాథ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతికి పీవీ గర్వకారణం



ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న సుభాష్

కాచిగూడ: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలుగు జాతికి గర్వకారణమని టీపీసీసీ ఓబీసీ విభాగ వైస్ చైర్మన్ కట్టెల సుభాశ్ అన్నారు. పీవీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా టీపీసీసీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు తనయుడు ప్రభాకర్ రావును కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కార్యక్రమంలో దేవిరెడ్డి విజితారెడ్డి, హరినాథ్ రెడ్డి, నర్సింగ్ రావు, రఘు, యాదగిరి, మురళి, విశ్వం, మధు, పండరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని వర్గల్ సరస్వతి ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్, యాదగిరిగుట్ట ఆలయ ట్రస్ట్ వైస్ చైర్మన్ పొద్దుటూరు నర్సింహారావు అన్నారు. ఆదివారం వీఎస్‌టీలోని నల్లపోచమ్మ దేవాలయం సమీపంలో మాతా వాకర్స్ క్లబ్, రఘువీర్ విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాతా వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు లింగ ప్రకాశ్, అధ్యక్షుడు డాక్టర్ వై.మురళీధరుడు, కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, కోశాధికారి కోనేరు జైహింద్, ఉపాధ్యక్షులు మారం సురేశ్ బాబు, వెంకట్, డాక్టర్ నీల శ్రీధర్, సలహాదారులు రామలింగేశ్వర్‌రావు, లోకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ: ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందజేస్తున్న పథకాలను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు అన్నారు. ఆదివారం కాచిగూడ, లింగంపల్లిలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు మీటర్ నంబర్‌కు ఫోన్ అనుసంధాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తు పాల్గొని ఫోన్ నెంబర్‌కు పథకం కోసం అనుసంధానం చేసుకున్నారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ సూర్యనగర్‌లోని డ్రైనేజీ, మంచి నీటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ముషీరాబాద్ బీఆర్‌ఎస్ యువజన నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు ముఠా జైసింహ అన్నారు. ఆదివారం జైసింహ డీజీఎం మోహన్‌రాజు, వాటర్ వర్క్స్ మెనేజర్ జ్యోతితో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను జైసింహ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సర్వోదయ కాలనీ అండ్ సూర్యనగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.ప్రవీణ్‌రాజ్, ప్రధాన కార్యదర్శి గురురాజ్ పట్వారీ, కోశాధికారి శేఖర్, వాసుదేవన్, పోల ప్రతాప్ పాల్గొన్నారు.